867) బౌళి / వరాళి

ప॥ ఎన్నడొకో సుజ్ఞానము యీ యాత్మకు । కన్ను లెదిటివి చూచి కాలము నిట్టాయను ।

చ॥ హేయములో సుఖము యెంగిలిలో సుఖము । కాయము నమ్మికదా కష్టపడెను ।
పాయములో చవులు పాపములో చవులు । మాయలు నమ్మికదా మనసూనిట్టాయను ॥

చ॥ కల్లలోనిబదుకు కాసువీసపుబదుకు । కల్లరి ప్రాణాలు నమ్మి కట్టుపడెను ।
యెల్లి నేటి తలపు యింద్రియాల తలపు । కొల్ల సంసారముగూడి గుణమునిట్టాయను ॥

చ॥ అంగడిబెట్టే సిరులు యలయింపులో సిరులు । దొంగజీవుడు యిట్లానే తొట్రుపడెను ।
అంగపు శ్రీవేంకటేశుడంతలో మన్నించగాను । ముంగిలెల్లా మోక్షమాయ ముచ్చటే యిట్టాయెను ॥